తెలుగు డిజిటల్ పత్రిక

T MEDIA

# విద్యా & ఉద్యోగ సమాచారం

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

25 సెప్టెంబర్ 2026

ఉద్యోగాలు | విద్యా అవకాశాలు | ప్రవేశాలు | పరీక్షలు | కెరీర్ మార్గదర్శనం




## రైల్వేలో 5,165 నాన్‌టెక్నికల్ ఉద్యోగాలు

**న్యూఢిల్లీ:** రైల్వే ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు శుభవార్త. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (RRB) నాన్-టెక్నికల్ పాపులర్ కేటిగరీస్ (NTPC) పోస్టుల భర్తీకి CEN 07/2026 నోటిఫికేషన్ విడుదలకు సిద్ధమవుతోంది. దేశవ్యాప్తంగా మొత్తం 5,165 ఖాళీలను భర్తీ చేయనున్నారు.

### గ్రాడ్యుయేట్ పోస్టులు

ఖాళీలు

**3,477**

**అర్హత:** సంబంధిత విభాగంలో డిగ్రీ

### ముఖ్యమైన పోస్టులు

- చీఫ్ కమర్షియల్ కమ్ టికెట్ సూపర్‌వైజర్
- స్టేషన్ మాస్టర్
- జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ కమ్ టైపిస్ట్
- సీనియర్ క్లర్క్ కమ్ టైపిస్ట్
- తదితరాలు

### ముఖ్యమైన తేదీలు

దరఖాస్తుల ప్రారంభం
**అక్టోబర్ 8, 2026**

చివరి తేదీ
**నవంబర్ 6, 2026**

**దరఖాస్తు విధానం:** RRB అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్.

## స్కూల్ పిల్లలకు 'సాఫ్ట్‌వేర్ సర్టిఫికెట్ కోర్సులు'




చెన్నై: స్కూల్ దశలోనే భవిష్యత్ కెరీర్‌పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఐఐటీ మద్రాస్ 'స్కూల్ కనెక్ట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. డేటా సైన్స్-ఏఐ, ఏరోస్పేస్, లా, సైబర్ సెక్యూరిటీ, ఫోరెన్సిక్ సైన్స్ వంటి రంగాలపై ప్రాథమిక పరిజ్ఞానం అందిస్తోంది.

- కేవలం రూ.500 నామమాత్రపు ఫీజుతో కోర్సులు నేర్చుకునే అవకాశం.
- కోర్సు పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్ అందిస్తారు.
- దేశ, విదేశాల్లో 5,000కు పైగా పాఠశాలలతో ఒప్పందం.
- ఏపీ, తెలంగాణకు చెందిన పాఠశాలల నుంచి 1,80 లక్షల మంది విద్యార్థులు రిజిస్టర్.
- ఈసారి 9వ తరగతి విద్యార్థులకు కూడా అవకాశం.

### కోర్సుల ముఖ్యాంశాలు

- డేటా సైన్స్ – ఏఐ
- ఏరోస్పేస్
- లా
- సైబర్ సెక్యూరిటీ
- ఫోరెన్సిక్ సైన్స్

నామమాత్రపు ఫీజు **రూ.500**

కోర్సు పూర్తి చేస్తే వారికి **సర్టిఫికెట్**

మీ పాఠశాల ఈ కార్యక్రమంలో ఉందో లేదో తెలుసుకోవడానికి ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ వెబ్‌సైట్‌ను చూడవచ్చు లేదా పాఠశాల ఉపాధ్యాయులను సంప్రదించవచ్చు.

## పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపులు షురూ



**అమరావతి:** అంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు – మార్చి 2027కు పంబంధించిన పరీక్ష ఫీజు చెల్లింపు షెడ్యూలను షెడ్యూల్‌ను ఇంటర్మీడియట్ విద్యామండలి విడుదల చేసింది. రెగ్యులర్ విద్యార్థులతో పాటు గతం పరీక్షల్లో ఉత్తీర్ణులు కూడా ఫీజు పరీక్షల్లో ఉత్తీర్ణత పొందని ఒకేషనల్ విద్యార్థులు కూడా ఫీజు చెల్లించవచ్చు.

### ఫీజు చెల్లింపు గడువులు

| | |
|---|---|
| సెప్టెంబర్ 24 – అక్టోబర్ 29 | ఎలాంటి అపరాధ రుసుము లేదు. |
| అక్టోబర్ 30 – నవంబర్ 10 | రూ.1,000 అపరాధ రుసుముతో. |
| నవంబర్ 10 తర్వాత | గడువు పొడిగింపు ఉండదు. |

### పరీక్ష ఫీజులు

| | |
|---|---|
| మొదటి సంవత్సరం థియరీ | రూ.600 |
| రెండో సంవత్సరం థియరీ | రూ.600 |
| రెండు సంవత్సరాలకు | రూ.1,200 |
| ప్రాక్టికల్ పరీక్ష | రూ.275 |
| బ్రిడ్జ్ కోర్సు సబ్జెక్టు | రూ.165 |
| వృత్తివిద్య బ్రిడ్జ్ కోర్సు ప్రాక్టికల్స్ | రూ.275 |

విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే ఫీజు చెల్లించి పరీక్షలకు సిద్ధం కావాలని ఇంటర్మీడియట్ విద్యామండలి సూచించింది.